TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం


అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440



RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 5 | 22- 3 - 2024 శుక్రవారం | పేజీలు : 6 | వెల.4/-



# ఆర్థిక మూలాలు ధ్వంసం చేస్తారా?

- పోటీని అడ్డుకునేందుకే మా పార్టీని నిర్వీర్యం చేస్తున్నారు
- కనీసం పోస్టర్లు ముద్రించలేని స్థితి
- ఇదీ పూర్తిగా అప్రజాస్వామికం
- మోదీకి కాంగ్రెస్సే టార్గెట్
- డెమోక్రసీకి ప్రమాదం
- ప్రజలు ఇచ్చిన విరాళాలను
- అడ్డుకోవటం అన్యాయం
- కాంగ్రెస్ అగ్రనేతల ఆక్రోశం

( ఆంధ్రప్రభ స్మార్ట్, డిల్లీ ప్రతినిధి)
ఎలక్టోరల్ బాండ్లను ఫ్రీజ్ చేయటమంటే... తమ పార్టీ ఆర్థిక మూలాలను ధ్వంసం చేయటమేనని, ఎన్నికల్లో పోటీ చేయకుండా తమ పార్టీని నిర్వీర్యం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం గోడలపై పోస్టర్లను అంటించేందుకు అవకాశం లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్ చేయడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గేతో పాటు.. ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ మండిపడ్డారు. బీజేపీ అప్రజాస్వామిక విధానాలను అవలంభిస్తోందన్నారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్ చేయడంపై సోనియా గాంధీ తొలిసారి మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తమ పార్టీకే కాదని మొత్తం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమన్నారు. ప్రజలు పార్టీ కోసం ఇచ్చిన విరాళాల వినియోగాన్ని అడ్డుకోవటం అప్రజాస్వామికమన్నారు.

**కనీసం పోస్టర్లకు డబ్బుల్లేవు**
కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ మాకెన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం తాము ప్రచారం చేసుకోలేకపోతున్నామన్నారు. పోస్టర్లు వేయించడానికి వీలులేని పరిస్థితులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కల్పిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ప్రజలకు తమకు మద్దతు ఇవ్వాలని అజయ్ మాకెన్ కోరారు. బీజేపీతో సహా ఏ రాజకీయ పార్టీ ఆదాయపు పన్ను చెల్లించనప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 బ్యాంకు ఖాతాలను ఎందుకు ఫ్రీజ్ చేశారని ఆయన ప్రశ్నించారు.

**ముమ్మాటికీ బీజేపీ కుట్రే**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యమే లేదన్నారు. బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేస్తే ఎన్నికల్లో ఎలా పోటీ చేయగలమన్నారు. ఎవరిదైనా బ్యాక్ అకౌంట్ మూసివేసినా, ఏటీఎం కార్డు పని చేయకుండా చేస్తే జీవించగలరా.. ప్రస్తుతం తాము ఎన్నికల్లో ప్రచారం చేసే పరిస్థితి లేకుండా బీజేపీ కుట్రకు పాల్పడిందన్నారు. ఎన్నికలకు 2 నెలల ముందు ఇలా చేయడం వల్ల కాంగ్రెస్‌ను ఎన్నికల్లో పోటీ చేయనివ్వకూడదనేదే బీజేపీ ఉద్దేశంగా కనిపిస్తోందని రాహుల్ ఆరోపించారు.

**కాంగ్రెస్సే మోదీ టార్గెట్**
కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసిందని ఆరోపించారు. అధికార పార్టీ వైఖరి ఎంతో ప్రమాదకరమన్నారు. బీజేపీ వేల కోట్ల రూపాయిలు విరాళాలుగా తీసుకుని.. కేవలం మా బ్యాంకు ఖాతాలను ఎందుకు స్తంభింపజేసిందని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విలువలు, ఆదర్శాలకు భారత్ పేర్గాంచిందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన విషయం ప్రజలకు తెలిసిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిష్పక్షపాతమైన ఎన్నికలు తప్పనిసరన్నారు. ప్రతి ఒక్కరికీ సమానమైన అవకాశాలుండాలని ఖర్గే పేర్కొన్నారు. మోదీ పాలనలో భారతదేశ ప్రతిష్ట దిగజారుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖాతాలను సీజ్ చేయడం ద్వారా ఎన్నికల్లో పోటీకి సంబంధించి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఓ రాజకీయ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డంకులు సృష్టించడం సరికాదని.. ఖర్గే అభిప్రాయపడ్డారు. ఎక్కడ చూసినా బీజేపీ ప్రకటనలే కనిపిస్తున్నాయి. తమ బ్యాంకు ఖాతాలు స్తంభిపజేయడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు.



# వైసీపీ మేనిఫెస్టోకు ముహూర్తం ఫిక్స్..

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో మే 13న లోక్సభ ఎన్నికలు జరుగనున్నాయి.. కాగా, ఇప్పటికే ఆయా పార్టీలు తమ మేనిఫెస్టోలపై దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఓ అడుగు ముందుకేసి వైసీపీ మేనిఫెస్టో తేదీని ఖరారు చేశారు. ఉగాది రోజున (ఏప్రిల్ 9న) వైసీపీ ఎన్నికల ఫెనిఫెస్టోను రిలీజ్ చేయనున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటికే 6 హామీలు అంటూ రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం ప్రారంభించింది. వైసీపీ మేనిఫెస్టోలో ఎలాంటి అంశాలు ఉండబోతున్నాయోనని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈసారి కూడా ప్రజల సంక్షేమంపై హామీలు ఇచ్చారా.. లేక అభివృద్ధి, రాజధాని అంశాలను కూడా మేనిఫెస్టోలో చేర్చారా అని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎదురు చూస్తున్నారు.

## కాంగ్రెస్ గూటికి మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

సీఎం రేవంత్ సమక్షంలో హస్తంలో చేరిక



...స్ ఆదిలాబాద్ లోక్ సభ పరిధిలోని ముధోల్ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి విట్టల్ రెడ్డి ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు.. ఆయన గురువారం నాడు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ కండువాను కప్పి సీఎం పార్టీలోకి ఆయనను సాదరంగా ఆహ్వానించారు. రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడుమ బొజ్జు పాల్గొన్నారు.

## 17 సీట్లను గెలిపించండి

**ఓటర్లకు బీజేపీ తెలంగాణ చీఫ్ కిషన్ రెడ్డి పిలుపు**



ఎన్డీయే కూటమికి 400 సీట్లు దాటాలనే లక్ష్యంతో పనీ చేస్తున్నామన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి . ప్రస్తుతం దేశంలో భారతీయ జనతా పార్టీకి 302 స్థానాలు ఉన్నాయని, వచ్చే ఎన్నికల్లో 370 సీట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు అని చెప్పారు. హైదరాబాద్‌లోని బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,. ప్రపంచ దేశాల ముందు దేశ గౌరవాన్ని పెంచిన వ్యక్తి నరేంద్ర మోదీనేని అన్నారు... గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఒక్క రోజు సెలవు తీసుకోకుండా దేశం కోసం ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశ గౌరవాన్ని పెంచాలంటే.. పేద ప్రజలకు సంక్షేమం అందాలంటే.. దేశంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలంటే మోదీనే మళ్లీ రావాలని 140 కోట్ల మంది ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు.. తెలంగాణలోనూ అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి 17కు 17 సీట్లు గెలిపించాలని ఓటర్లను కోరారు.



# 99 హామీల అమలు బూటకం

- ఐదేళ్ల పాలనలో విధ్వంసం.. దోపిడీ
- విశ్వసనీయత ఓ నాటకం
- మళ్లీ జనాన్ని మోసం చేయటానికే సిద్ధం

**అమరావతి :** 99శాతం హామీల అమలు అనేది సీఎం జగన్ బూటకం మాటలని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు. జగన్ ప్రతిపక్ష నేతగా నాడు ఇచ్చిన 99 హామీలను ప్రస్తావిస్తూ మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్న జగన్ రెడ్డి తన గత హామీలపై బదులిచ్చాకే మళ్లీ బస్సెక్కాలి అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. 5ఏళ్ల పదవీ కాలాన్ని విధ్వంసాలకు, కక్షా రాజకీయాలకు, దోపిడీకి వెచ్చించిన ఏకైక సీఎం జగన్ రెడ్డి. 99 శాతం హామీల అమలు అనే జగన్ మాట బూటకం%శా% విశ్వసనీయతపై అతని కబుర్లు అతిపెద్ద నాటకం, మళ్లీ ప్రజలను మోసం చేయడానికి వస్తున్న నువ్వు%శా% ముందు నీ గత హామీలపై బదులిచ్చాకే బస్సెక్కు జగన్ ! అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. హామీలు నెరవేర్చి ఓట్లు అడగటానికి వస్తా అన్నావు, ఏముఖం పెట్టుకుని ప్రజలలోకి వెళ్తావ్ జగన్, పరదాలు ఉంటే నీకేంటీ. అని నారా లోకేష్ పోస్టింగ్ ను చంద్రబాబు రీ ట్వీట్ చేశారు.

## 'బీఈ'లో కలరా టీకా ఉత్పత్తి

### అందరికి అందుబాటులో వాక్సిన్లు

హైదరాబాద్‌కి చెందిన బయోలాజికల్-ఈ సంస్థ మరో కొత్త వ్యాక్సిన్ ఉత్పత్తిని ప్రారంభించనున్నది. ఓరల్ కలరా వ్యాక్సిన్ ఉత్పత్తి కోసం అంతర్జాతీయ వ్యాక్సిన్ ఇన్‌స్టిట్యూట్ (ఐవీఐ), బీఈ మధ్య ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. బీఈ సంస్థకు ఓసీ-వీఎస్‌కు చెందిన టెక్నాలజీని ఐవీఐ సంస్థ ట్రాన్స్‌ఫర్ చేస్తున్నది. సురక్షితమైన, సమర్థవంతమైన, అందరికీ అందుబాటులో ఉండే రీతిలో ఐవీఐ సంస్థ వ్యాక్సిన్లను ఉత్పత్తి చేస్తుంటుంది. అయితే నోటి ద్వారా వేసుకునే కలరా వ్యాక్సిన్ ఉత్పత్తి కోసం గత ఏడాది నవంబర్‌లో ఐవీఐ, బీఈ మధ్య లైసెన్స్ అగ్రిమెంట్ జరిగింది.

ఆ ఒప్పందం ఆధారంగా నేటి నుంచి ఐవీఐ సంస్థ టెక్నాలజీ బదిలీ ప్రారంభించింది. బయోలాజికల్ ఈ సంస్థకు చెందిన ల్యాబరేటరీల్లో ఆ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా కలరా వ్యాధి విస్తరిస్తున్నదని, ఈ నేపథ్యంలో అతి తక్కువ ధరకే వ్యాక్సిన్ తయారు చేయాలన్న సంకల్పంతో ఐవీఐ, బీఈ సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. టీకా తయారీ కోసం జరిగే టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ 2025 నాటికి ముగుస్తుందని బీఈ సంస్థ తన ప్రకటనలో వెల్లడించింది. ఇండియాతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌కు కావాల్సిన కలరా వ్యాక్సిన్‌ను బీఈ సంస్థే ఉత్పత్తి చేయనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## విశ్వేశ్వర స్వామీ ఆలయంలో ప్రత్యేక పూజలు...

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**మన సాక్షి గొంతుక పెద్దపల్లి :**
గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలం, మల్యాల్ గ్రామంలో శ్రీ. విశ్వేశ్వర స్వామీ శివాలయం 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా విశ్వేశ్వర స్వామీ దేవాలయాన్ని సందర్శించుకోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్, లంక సదయ్య, గజవెని సదయ్య, గ్రామస్థులు, భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన గోదావరితోనే ప్రాణులకు రక్షణ.








**లక్షెట్టిపేట్ మార్చ్.20 (మనసాక్షి) గొంతుక**
పరిశుభ్రతతో కూడిన గోదావరి నదితోనే సర్వ ప్రాణులకు రక్షణ లభిస్తుందని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా అన్నారు. బుధవారం పట్టణంలోని గోదావరి నది ఒడ్డున పేరుకుపోయిన చెత్త చెదరాన్ని కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్ కుమారస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ.... పరిశుభ్రమైన నీటితోనే సకల జీవరాశుల మనుగడ సాధ్యమవుతుందన్నారు. నీటి కాలుష్యం వలన అనేక అనర్థాలు కలిగి జీవకోటి మనుగడకు ముప్పు వాటిల్లుతుందని ఆయన వివరించారు. ముఖ్యంగా పండుగలు, ఇతర కార్యక్రమాల నేపథ్యంలో గోదావరి ఒడ్డున చెత్త వేయడం వలన నీరు కలుషితంగా మారి మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రతి ఒక్కరూ జీవ నదుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, రసాయన శాస్త్ర విభాగధిపతి కుమారస్వామి మాట్లాడుతూ... గత ఐదేళ్లుగా కళాశాల విద్యార్థులతో కలిసి సేవ్ గోదావరి - క్లీన్ గోదావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమన్నారు.సుమారు 75 మంది విద్యార్థులు, అధ్యాపక బృందం గోదావరి నది ఒడ్డున చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ గంగయ్య, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా బియ్యాల తిరుపతి ఎన్నిక.



**లక్షెట్టిపేట మార్చి.20 (మనసాక్షి) గొంతుక**
కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బియ్యాల తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, డిసిసి అధ్యక్షురాలు సురేఖమ్మ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బియ్యాల తిరుపతి మాట్లాడుతూ..... నాపై నమ్మకంతో మంచిర్యాల జిల్లా అధికార ప్రతినిధి నియమించిన ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు, సురేఖమ్మ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాని అన్నారు. ఈ పదవితో నాకు మరింత బాధ్యత పెరిగిందని తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం తిరుపతిని పలువురు నాయకులు కార్యకర్తలు అభినందించారు.

# పాలకుర్తి అభివృద్దే లక్ష్యంగా...!

**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి**



**పాలకుర్తి మార్చ్ 21( మన సాక్షి గొంతుక )**
పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ మరియు పాలకుర్తి మండల ఇంచార్జ్ తిరుపతి రెడ్డి తో కలిసి పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్ అన్ని గ్రామాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ముఖ్య యువజన కాంగ్రెస్ నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదాస్ హరీష్ గౌడ్ మాట్లాడుతూపాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరింది అంటే, పాలకుర్తి ప్రాంత ప్రజలకు పట్టిన పీడ విరగడయింది అంటే,నయవంచకుడు, మోసగాడు,దగాకోరు , దయాకర్ రావు చీడ- పీడ విరగడ అయింది అంటే దానికి కారణం మన ప్రియతమ నాయకురాలు పేద ప్రజల ఆశాజ్యోతి ప్రజాసేవె ప్రాణంగా ప్రజా శ్రేయసే అంతిమ లక్ష్యంగా పెట్టుకొని మనకోసం మన పాలకుర్తి ప్రాంత ప్రజల కోసం ఈ పేదల కోసం తన విలాసవంతమైన జీవితాన్ని వదులుకొని మన మధ్యలోకి వచ్చిన మన నియోజకవర్గ వాస్తవ్యురాలు,స్థానికురాలు మన జాన్సమ్మ అని కొనియాడారు పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీకి నూతన వైభవం తీసుకొచ్చేందుకు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం జరిపించడం కోసం పార్టీ జెండా మోసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఝాన్సీ రెడ్డి కి ప్రతి యువజన కాంగ్రెస్ నాయకుడు అండగా ఉండాలని వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.పార్టీ నియమాలకు పార్టీ పెద్దలకు కట్టుబడి ఉండాలని సూచించారు.

రాబోయే ఎంపీ ఎలక్షన్లో పార్టీ గెలుపు కోసం ప్రతి యువజన నాయకుడు ముందుండి పోరాడాలని,రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ సాధించి శాసన సభ్యురాలు యశస్వి రెడ్డి కి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి కి కానుక ఇవ్వాలని సూచించారు యుద్ధంలో సైనికుని లాగా ప్రతి యువజన కాంగ్రెస్ నాయకుడు ఒక సైనికుని లాగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోన మహేందర్ రెడ్డి మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బక్క రాజు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు,లావుడియా భాస్కర్ మండల యువజన నాయకులు కమ్మగాని శ్రావణ్,బత్తిని అశోక్, కోల వేణు,మూస్కు అనిల్, కమ్మగాని శోభన్ బాబు అన్ని గ్రామాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 61వ సహాయ కార్యక్రమం



**మన సాక్షి గొంతుక : మర్కుక్ మార్చి 21**
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజ్ఞాపూర్ 3వ వార్డుకు చెందిన మర్క%శీ%టి బాలరాజు అనే అతను ఇటీవలే గుండె సంబంధ వ్యాధితో చనిపోగా ఇతనికి ఎలాంటి ఆస్తులు ఇల్లు లేవు అని వీరికి భార్య స్వరూప పిల్లలు అశ్వత,సుశీత, వీణ ఉన్నారు.మన ఫౌండేషన్ దృష్టికి గుంటక శ్రీనివాస్ ద్వారా తెలుసుకోవడం జరిగింది.వారికి మన ఫౌండేషన్ తరపున మూడు వేల ఐదు వందల రూపాయల నిత్యావసర సరుకులు, పదకొండు వెల ఐదువందల రూపాయల నగదును మొత్తంగా పదిహేను వెల రూపాయల విలువ గా సహాయము చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుర్రం తులసీదాస్,ఉపాధ్యక్షులు కొండాపురం యాదగిరి, కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు గుంటకు శ్రీనివాస్,టెంట్ నర్సింలు, నాగపురి రమేష్,పెదూరి శ్రీనివాస్,యాట ఆంజనేయులు,మంగళంపల్లి సత్యనారాయణ,తిగుల్ల కేశవ్,జాల మల్లేశం,గ్రామానికి చెందిన రొట్టెల శ్రీనివాస్,శ్రీరామ్ కృష్ణ,పెర్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కార్డు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి...



**మన సాక్షి గొంతుక పెద్దపల్లి :**
మంథని కార్మికులు లేబర్ కార్డు పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగ చేసుకోవాలని సహాయ కార్మిక శాఖ అధికారి హేమలత బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లేబర్ కార్డు జారీ విషయంలో కార్మిక శాఖలో అవినీతి జరిగేందుకు ఆస్కారం లేదని ఆమె తెలిపారు. మంథని కార్యాలయ పరిధిలో భవన నిర్మాణ, ఇతర కార్మికులకు దరఖాస్తు చేసుకునేందు సంక్షేమ పథకాల దరఖాస్తులు అన్నీ కేవలం మీ-సేవ ద్వారా మాత్రమే అమలు చేస్తున్నారని, ఎలాంటి మధ్యవర్తిత్వం ద్వారా దరఖాస్తు ప్రక్రియలు జరగవని ప్రజలు గమనించగలరని ఆమె కోరారు. మీసేవ ద్వారా నమోదు చేసుకొని అనంతరం అర్హులైన వారు నేరుగా మంథని సహాయ కార్మిక శాఖ కార్యాలయంలో సంప్రదించాలని, దళారులను ఆశ్రయించకుండా దరఖాస్తు పత్రాలను కార్యాలయంలో ఇవ్వగలరని ఆమె సూచించారు. మంథని సహాయ కార్మిక శాఖ కార్యాలయం పరిధిలో దళారీ వ్యవస్థ లేదని ప్రజలు గమనించగలరని ఆమె కోరారు. భవన నిర్మాణ కార్మికులు నూతన దరఖాస్తు చేసుకునేందుకు రూ.110 ఫీజు మీ సేవలో చెల్లించి నమోదు కాగలరని ఆమసూచించారు. నమోదు కాబడినటువంటి కార్మికులు ఐదు సంవత్సరాలు దాటకుండా నమోదును పునరుద్ధరించుకోగలరని ఆమె వివరించారు.




## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

**మన సాక్షి గొంతుక ఓదెల :**
ఓదెల మండల కేంద్రంలో ఇటీవల మరణించిన ముద్దసాని వెంకటసాయి కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు రమేష్ సరిత మొ%శీ%డమ్మ కుమారస్వామి క్రాంతి వారి కుటుంబ సభ్యులను అలాగే ఇందుర్తి శంకరమ్మ కుటుంబ సభ్యులు కుమారుడు రామచంద్రం , శంకరయ్య వారి కుటుంబ సభ్యులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనో ధైర్యం చెప్పినారు వారి వెంట బోడకుంట శంకర్ తీర్థాల వీరయ్య గడి గోప్పుల సంతోష్ గడి గోప్పుల నరేష్ నాగవల్లి జగదీశ్వర్ తాళ్లపల్లి సునీల్ అసంశెట్టి నాగేష్ చింతం రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## దాన కర్ణుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి

**- అలాంటి వ్యక్తిపై ఆరోపణల పూర్తిగా ఖండిస్తున్నాం**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం**
ఎవరికైనా ఆపదా ఉందంటే సహాయం అందించడం, విద్యార్థుల చదువుల కోసం సొంత భూమిని ఇచ్చిన దాన కర్ణుడు కొమ్మురి ప్రతాపరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజక వర్గంలో గతంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హయాంలో తన స్వంత ఖర్చుతో రిజర్వాయర్ ఏర్పాటు కోసం ప్లానింగ్ చేయించారని,నర్మెట్ట విద్యార్థుల కోసం పాఠశాల భవనాన్ని నిర్మించడం కోసం స్థలాన్ని దానం చేసిన గొప్ప వ్యక్తి కొమ్మూరి అని, అన్నారు .గెలిచినా ఓడిన నిత్యం ప్రజల మధ్య ఉండే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పైన గాంధీభవన్లో కొందరు వ్యక్తులు స్వార్థపూరిత రాజకీయాల్లో భాగంగా కంప్లీట్ చేయడం వారి వ్యక్తిత్వానికి నిదర్శనం అని అన్నారు. తాను తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి ఎంతోమందిని ఆదుకున్న వ్యక్తి అని, అలాంటి వారిపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదు అని వారి ఆరోపణలు ఖండిస్తున్నట్లుగా తెలియజేశారు.

## విద్య జీవితానికి వెలుగునిస్తుంది : కోట్ల సంధ్య జగన్ మోహన్



**మన సాక్షి గొంతుక //ప్రతినిధి// మహేశ్వరం// మార్చి 21 (చిక్కిరి శ్రీకాంత్‌లి)**
అమంగల్ మండలం శెట్టిపల్లి గ్రామం వచ్చే నెలలో జరగబోయే పరీక్షల సందర్భంగా స్వగ్రామం శెట్టిపల్లి లో ప్రభుత్వ పాఠశాల లో చదువుకునే విద్యార్థులకు ఈరోజు పరీక్ష ప్యాడ్ లు మరిరు పెన్నులు బాక్సలు పంపిణి చేయడం జరిగింది. మాజీ సర్పంచ్ కోట్ల జగన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో విద్యార్థులకు మరియు పాఠశాలకు తమ వంతు సహకారం కచ్చితంగా ఉంటుంది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులులకు మరియు అధ్యాపకులకు తెలిపారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామస్థులు వెంకటయ్య, చంద్ర మౌళి, రాములు గౌడ్, యాదయ్య, కేశయ్య తదితరులు పాల్గొన్నారు

# హాస్పిటల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి






**– టీమ్స్ హాస్పిటల్ పనులను పరిశీలించిన వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు.**

మన సాక్షి గొంతుక :తెలంగాణ బ్యూరో

రంగారెడ్డి జిల్లా బ్యూరో న్యూస్:గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో కొత్తపేటలో నిర్మిస్తున్న టీమ్స్ హాస్పిటల్, మహేశ్వరం మెడికల్ కాలేజీ పనులకు సంబంధించి వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి సమావేశం నిర్వహించారు.మెడికల్ కాలేజీకి సంబంధించిన ప్రతిపాదనలు,అవసరమైన మౌలిక సదుపాయాల గురించి సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది.ఖచ్చితమైన ప్రణాళికలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.అనంతరం నిర్మాణంలో ఉన్న కొత్తపేట టీమ్స్ హాస్పిటల్ పనులను వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు, వైద్య ఆరోగ్య జాయింట్ సెక్రెటరీ సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి పరిశీలించారు.టీమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎల్ అండ్ టి ఇంజనీర్స్ వివరించారు.నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను తనిఖీ చేసారు.హాస్పటల్ నిర్మాణ పనుల పురోగతి పై ఆరా తీస్తూ, పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను సెక్రటరీ ఆదేశించారు.ఈ పర్యటనలో వైద్య ఆరోగ్య,



కుటుంబ సంక్షేమ శాఖ జాయింట్ సెక్రెటరీ సత్యనారాయణ, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారి డాక్టర్ వాణి, గచ్చిబౌలి టీమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ విమల థామస్, వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రియ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, తహశీల్దార్లు జానకి, విజయలక్ష్మి, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగడి కిష్టాపూర్‌లో కోటి గోటి తలంబ్రాల దీక్ష

- **గోటితో వడ్లు వలిచి భక్తిని చాటుకున్న గ్రామస్థులు**

మన సాక్షి గొంతుక : మర్కుక్ మార్చి 21





సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడి కిష్టపూర్ గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో గురువారం శ్రీ రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రాచల శ్రీరాముని కళ్యాణ తలంబ్రాలు గోటితో వడ్లు వలిచే కార్యక్రమం గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్,గ్రామ తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి రాములు గౌడ్,మాట్లాడుతూ రామ నామమే శాశ్వతం అంటూ రామకోటి రామ నామాన్ని లిఖింపజేస్తూ భక్తులను భక్తి మార్గం వైపు మల్లె విధంగా విశేష సేవలు అందిస్తూ, భద్రాచలంలో నిర్వహించే సీతారాముల కళ్యాణం కోసం ప్రత్యేకంగా వడ్లను గోటితో వలిచి వాటిని తిరిగి భద్రాచలం పంపే మహా భాగ్యాన్ని మా అంగడి కిష్టాపూర్ గ్రామానికి దక్కడం అదృష్టంగా భావిస్తూ ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజును అభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు,ఆలయ ప్రధాన అర్చకులు వెంకట నరసింహ శర్మ,గ్రామ మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి,గుడాల అశోక్, బల్లి నాగరాజు,మహేందర్ రెడ్డి,గడీల తిరుపతి,వెంకటేష్, చారి,తోట సత్యం,సాయిలు, రాజు,గణేష్, మహిళలు, చిన్నారులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**మర్కుక్ సబ్ ఇన్స్పెక్టర్ మధుకర్ రెడ్డి**

మన సాక్షి గొంతుక : మర్కుక్ మార్చి 21



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సబ్ ఇన్స్పెక్టర్ మధుకర్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి సరదాగా మొదలయ్యే అలవాటుతో చివరికి బానిసలుగా మరి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.యువత తల్లిదండ్రులు కూడ తమ పిల్లల నడవడికను అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అన్నారు.15 సం,,రాల నుంచి 25 సం,,రాల లోపు ఉన్న యువత ఎక్కువగా మత్తుకు బానిసవుతున్నారని తెలిపారు.గ్రామాల్లో ఎక్కడైనా చిరు వ్యాపారులు ఎక్కడైనా వారి వారి షాప్ లో గుట్కా పాన్ అమ్ముతున్నారని తెలిస్తే వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.అలాగే గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయించిన సేవించిన తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.ఒక వేళ గ్రామాల్లో ఎవరైనా గంజాయి సేవించే వ్యక్తులను గుర్తించి వారి ద్వారా గంజాయి ఎక్కడి నుండి సప్లై చేస్తున్నారు అనే సమాచారన్నీ సేకరించాలని తెలిపారు.గ్రామాల్లో యువతను ప్రజలను రక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు,యువత గంజాయి,మరియు మత్తు పదార్థాలు సేవించిన మత్తులో ఎన్నో చట్టవ్యతిరేకమైన కార్యక్రమలు చేసే అవకాశం ఉన్నందున ముందుగానే దాన్ని నిర్మిలించాలన్నారు,

ప్రతి గ్రామంలో సిసి కెమెరా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

రోజు రోజుకు నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో సీసీ కెమెరాల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు.ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని తెలిపారు.సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించొచ్చని తెలిపారు.ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు సూచించారు.

# కేశంపేట మండల నిర్దవెల్లి ఎంపీటీసీ దిద్దెల కిష్టమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

మన సాక్షి గొంతుక : రంగారెడ్డి జిల్లా బ్యూరో

షాద్ నగర్ నియోజక వర్గం లోని కేశంపేట మండల నిర్దవెల్లి టిఆర్ఎస్ పార్టీకీ చెందిన ఎంపీటీసీ దిద్దెల కిష్టమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కిష్టమ్మకు శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,కేశంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చేదురువెల్లి భాస్కర్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..



# బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడుగా భూరెడ్డి జనమే జయరెడ్డి

మన సాక్షి గొంతుక /యాదాద్రి భువనగిరి




భారతీయ జనతా యువ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు గా మోటకొండూరు మండలం కాటపల్లి గ్రామానికి చెందిన భూరెడ్డి జనమే జయరెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ నియామక పత్రం విడుదల చేసారు. ఈ సందర్భంగా బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు భూరెడ్డి జనమే జయరెడ్డి మాట్లాడుతూ రాష్టంలో నిరుద్యోగుల సమస్యలు తీర్చడంలో గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆరోపించారు.జిల్లాలో త్వరలో నిరుద్యోగుల సమస్యపై రాష్ట ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం అవుతామని తెలిపారు.

ఎన్నికకు సహకరించిన జిల్లా,రాష్ట నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని యువత సమస్యలపై పోరాడుతూ బీజేవైఎం బలోపితానికి కృషి చేస్తానని తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలుపు కోసం బిజెవైఎం నాయకులంతా కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించి భువనగిరి గడ్డపై కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు

# అనసూయ కుటుంబానికి రాష్ట ప్రభుత్వం అండగా ఉండాలి

- **10 లక్షలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి**
- **ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు డిమాండ్**

మన సాక్షి గొంతుక :తెలంగాణ బ్యూరో



చౌదర్ గూడా మండలానికి చెందిన మధ్యాహ్నం భోజనం కార్మికురాలు అనసూయ రాత్రి గుండెపోటుతో మరణించారనీ ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని అలాగే హఠాన్మరణం చెందిన అనసూయ కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్ గ్రేసియా 10 లక్షలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు రాష్ట ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా మధ్యాహ్నం భోజనం కార్మికురాలుగా విద్యార్థులకు భోజనాలు వండుతూ సేవ చేసిన అనసూయ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబానికి ఏఐటీయూసీ జిల్లా కమిటీ తరపున రాగాడ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం తక్షణమే ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశాడు.

# మృతురాలి కుటుంబానికి అర్థికసాయం

**బిజెపి మండల అద్యక్షులు రాంరెడ్డి**



మన సాక్షి గొంతుక : ప్రతినిధి మర్కుక్ మార్చి 21

సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలంలోని దమరకుంట గ్రామానికి చెందిన మంగలి నర్సమ్మ ఈ రోజు అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న బిజెపి మర్కుక్ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి,బాధిత కుటుంబానికి పరామర్శించి రూ.5 వేల అర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింలు,వెంకటేష్,పత్తి మహేష్,గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



మన సాక్షి గొంతుక :తెలంగాణ బ్యూరో



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం అదేవిధంగా పిసిసి సభ్యులు మొహమ్మద్ అలీఖాన్ బాబర్, రఘు, కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు, సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ తదితరులు ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యేకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన తాండ్ర విశాలా శ్రావణ్ రెడ్డి కేశంపేట జడ్పిటిసి



మన సాక్షి గొంతుక :రంగా రెడ్డి జిల్లా బ్యూరో

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..




## నాలుక కత్తి కంటే పదునైనది

మన సాక్షి గొంతుక/ కవిత్వం

బల్లెక్కిన మాటలే......
ప్రగతికి నిరోధకలైతే.....
ప్రజాస్వామ్య మనుగడ...
ప్రమాదంలో పడుతుంది....
నాయకుడి పదునైన మాటలే...
ప్రతీకార జ్వాలను రగిలిస్తాయి...
పాలకుల ఒంటెద్దు పోకడలే...
ప్రభుత్వాలను కూల్చేస్తాయి....
అనవసరపు మాటలే.....
అనర్థాలను సృష్టిస్తుంది.....
కోపం,ఆవేశం పెరిగిపోతే....
ఆత్మీయత అనురాగాలు.....
దూరమైపోతాయి......
ఆశ,అత్యాశ కలిగితే...
మనుషులో దుర్గుణాలు....
మొదలవుతాయి......
చివరికి కుటుంబ బంధాలు...
మానవ సంబంధాలు....
మాయమైపోతాయి.....
ఆనందం ఆవిరై పోతే...
ఆర్తనాదాలు ఆరంభమైతాయి...
ఆవేశం కట్టలు తెగితే....
విషాదం విస్తరిస్తుంది...
ఆత్మీయ బంధాలు.....
అగుపించకుండా పోతే....
ప్రేమానుబంధాలు .......,
మాయమవుతాయి....
మాటలే గుణపాలై...
మనస్సును గాయపరుస్తే...
మానవ సంబంధాలు....
మాయమైపోతాయి......
ప్రగతి రథచక్రాలు......
పరుగులు పెట్టాలంటే....
నికార్సైన నీతివంతులు....
కదం తొక్కుతూ కదలాలి.....
మానవ సంబంధాల ఐక్యతకై....
కలిసి ముందుకు నడవాలి...
వ్యక్తిగతంగా గౌరవం కన్నా....
దేశ ఖ్యాతిని వెలిగెత్తి చాటుటకై....
రక్షకుడిగా ముందడుగు వేయాలి...
ధర్మ రక్షణ స్థాపన కై....
కర్తవ్యా దీక్షతో కదం తొక్కుతూ...
జై హింద్ అంటూ ముందుకు సాగాలి.

**వి.జానకి రాములు గౌడ్**

# మహిళల రక్షణ, భద్రత షి టీం బాధ్యత

- మహిళల భద్రత కు ప్రాదాన్యం.. వేదింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు
- జిల్లా షీ టీమ్ ఇంఛార్జి ఎస్ఐ హైమ

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్::





ఆపదలో తోడుగా. మహిళలకు అండగా పూర్తి భద్రతనిస్తున్న రామగుండం కమీషనరేట్ షీ టీమ్స్ మంచిర్యాల జిల్లా: మంచిర్యాల పట్టణంలో గల శ్రీ నందిని నృత్యాలయం గురువు కల్పన గారి విద్యార్థినిలు కు మంచిర్యాల షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హైమా మాట్లాడుతూ... రామగుండం పోలీస్ కమిషనరేట్ లో మహిళల భద్రత ను దృష్టిలో 'మీ భద్రతే మా లక్ష్యం' అనే నినాదం తో "అభయ (మై ఆటో సేఫ్) అనే మొబైల్ అప్లికేషన్ ను ప్రారంభించారని ఆట్టి అప్లికేషన్ ను అత్యవసర సమయం లో ఎలా ఉపయోగించాలి, దాని ఉపయోగంను విద్యార్థులకు టీచర్ లకు వివరించారు. ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించడం షి టీం బాధ్యత అని , మహిళలు ఏదైనా సమస్య వస్తే ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని, స్కూల్ విద్యార్థినిలకు సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, హాక్ ఐ ఆప్ గురించి వివరించారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి మహిళకు షీ టీమ్ సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరి ఏ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు అత్యవసర సమయంలో డయల్ 100 కి, రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీమ్ 6303923700 నెంబర్, స్థానిక పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు, వెంటనే స్పందించి మీ రక్షణకై షీ టీమ్, పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు అదేవిధంగా ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సై తో పాటు కానిస్టేబుల్ జి సతీష్, శ్రావణ్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, టీచర్స్, విద్యార్థినిలు పాల్గొన్నారు.


# ప్రజల సంక్షేమం కోసం పరితపించే నాయకుడు కొమ్మూరి

- కొమ్మూరి పై ఆరోపణలు ఖండిస్తున్నాం
- జనగామ నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్
- మండల యువ నాయకులు ఎద్దు హరీష్





కిసాన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగిటి నరేష్



మండల యువ నాయకులు ఎద్దు హరీష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ నియోజక వర్గంలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు వాళ్ల దుర్బుద్ధితో వాళ్ల స్వార్థం కోసం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మీద గాంధీ భవన్ లో కంప్లైంట్ చేయటం చాలా సిగ్గుమాలిన చర్య అని బచ్చన్నపేట మండల ఇంచార్జ్ నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు జనగామ నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్, మండల యువ నాయకులు ఎద్దు హరీష్ అన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాలుగా చేర్యాల జనగామ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం పరితపించే నాయకుడి మీద పిర్యాదు చేయటం చాలా బాధకరమని ,ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయటం వారికే సాధ్యం ఆని తెలియజేశారు. ప్రతాప్ ఆన్న దగ్గర ఉండి అన్నం పెట్టిన వారికీ సున్నం పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారు అదివారివ్యక్తిత్వానికినిదర్శనమనిఅన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థి నాయకుడి కన్నుసన్నల్లో నడిచినట్టు నటించి కాంగ్రెస్ పార్టీ ముసుగులో పార్టీ కి మన నాయకుడికి వెన్నుపోటు పొడిచి ప్రత్యర్థి తో లోపాయకారి ఒప్పందం చేసుకొని రిజల్ట్ తరువాత అజ్ఞాతంలో ఉన్నా వీళ్ళు ప్రజలకూ పార్టీకి దూరంగా ఉండి ఇప్పుడూ ఏకంగా అన్నం పెట్టిన వారికీ సున్నం పెట్టే వీరి వేషాలు ప్రజలు కార్యకర్తలు గమనిస్తున్నారని వీరు ఈ పద్దతి మర్చుకొకపోతే ప్రజలు కార్యకర్తలు ఉరికించి కొట్టే రోజులూ త్వరలో వస్తాయని వారు హెచ్చరించడం జరిగింది .

ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి శ్రీనివాస్, కొక్కలకొండ బాబు, గంగరబోయిన మహేందర్, ఎద్దు నాగయ్య, మండల యువ నాయకులు ఎద్దు హరీష్, కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు

# మొరం మట్టి తరలిస్తున్న వాహనాలు సీజ్

- ముగ్గురిపై కేసు నమోదు
- బచ్చన్నపేట ఎస్సై కంకల సతీష్ కుమార్

మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం



ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక లేదా మొరం తరలిస్తే చర్యలు తప్పవని బచ్చన్నపేట ఎస్సై కంకల సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లోని కొన్నే గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్న క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకు పెట్రోలింగ్ భాగంగా వెళ్తున్న క్రమంలో మొరం ట్రాక్టర్లను మట్టి తోడే జేసీబీ ని అదుపులోకి తీసుకొని జెసిబి ఓనర్ తోపాటుగా ఇద్దరూ ట్రాక్టర్ ల డ్రైవర్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కంకల సతీష్ కుమార్ తెలిపారు. ఇకపై ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా అక్రమంగా మొరం,లేదా ఇసుక , కలప తరలించినచో కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొమ్మూరిపై ఆరోపణలు ఖండిస్తున్నాం...!

**తమ్మడపల్లి గ్రామం మాజీ సర్పంచ్ మేకల కవిత రాజు**

మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం



జనగామ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పై కొంతమంది వ్యక్తులు కావాలనే లేనిపోని ఆరోపణలు చేస్తూ గాంధీభవన్లో కంప్లీట్ చేశారని ఇలాంటి పార్టీ వ్యతిరేక విధానాలు ఖండిస్తున్నామని బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామం మాజీ సర్పంచ్ మేకల కవిత రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం లో ప్రజలకు అందుబాటులో ఉంటున్న నాయకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. వారిపై కొంతమంది వ్యక్తులు చేస్తున్న ఆరోపణలు ఆ వాస్తవాలు అని ఇలాంటి రాజకీయాలు చేయడం తప్పు అని అన్నారు. ఈ పద్ధతిని మార్చుకోవాలని తెలియజేశారు.

# దానకర్ణుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి

- అలాంటి వ్యక్తిపై ఆరోపణల పూర్తిగా ఖండిస్తున్నాం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం



ఎవరికైనా ఆపగా ఉందంటే సహాయం అందించడం, విద్యార్థుల చదువుల కోసం సొంత భూమిని ఇచ్చిన దాన కర్ణుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజక వర్గంలో గతంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హయాంలో తన స్వంత ఖర్చుతో రిజర్వాయర్ ఏర్పాటు కోసం ప్లానింగ్ చేయించారని,నర్మెట్ట విద్యార్థుల కోసం పాఠశాల భవనాన్ని నిర్మించడం కోసం స్థలాన్ని దానం చేసిన గొప్ప వ్యక్తి కొమ్మూరి అని, అన్నారు .గెలిచినా ఓడిన నిత్యం ప్రజల మధ్య ఉండే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పైన గాంధీభవన్లో కొందరు వ్యక్తులు స్వార్థపూరిత రాజకీయాల్లో భాగంగా కంప్లీట్ చేయడం వారి వ్యక్తిత్వానికి నిదర్శనం అని అన్నారు. తాను తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి ఎంతోమందిని ఆదుకున్న వ్యక్తి అని, అలాంటి వారిపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదు అని వారి ఆరోపణలు ఖండిస్తున్నట్లుగా తెలియజేశారు.

## టైలర్లను ప్రభుత్వం ఆదుకోవాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండలం టైలర్ల సమావేశం ముఖ్య అతిథిగా తెలంగాణ టైలర్ల సంఘం జేఏసీ రాష్ట్ర చైర్మన్ గాలి తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమప్పటి నుంచి ఇప్పటివరకు టైలర్ల సమస్యల గురించి కొట్లాడుతూనే ఉన్నాం ఇప్పటివరకు టైలర్ చిన్నచూపుగా చూస్తారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరేది ఒకటే ప్రతి ఒక్క టైలర్ లకు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరుకుంటున్నాము. 50 ఏళ్లు దాటిన వారికి పింఛన్ ఇవ్వాలి బ్యాంకు నుండి నేరుగా మిత్తి లేని రుణాలు ఇవ్వాలి. రెడీమేడ్ దుస్తుల వల్ల టైలర్లకు గిరాకి లేక విలవిలలాడుతున్రు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా టైలర్ లను చిన్నచూపు చూడకుండా టైలర్ల ల గురించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్స్ ప్రతి మండలానికి మహిళా సంఘాల ఇస్తే అందరు మహిళలు బట్టలు కుట్టడం వల్ల వారికి ఉపాధి కల్పన జరుగుతుందని, ఇకనుంచి ప్రైవేటు వాళ్లకు ఇవ్వకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో నరసింహులు ,సుధాకర్, నర్సింగరావు , రమేష్ పాల్గొన్నారు

# చెరువును తలపిస్తున్న ఎన్హెచ్ 63 జాతీయ రహదారి

**మున్సిపాలిటీ నిర్లక్ష్యానికి నిలువుటద్దం. మున్సిపాలిటీ అయినా కానీ అభివృద్ధి లేదు. -చిన్నపాటి వర్షానికి చెరువులా మారింది.**

లక్షెట్టిపేట మార్చి.21(మన సాక్షి గొంతుక)



మున్సిపాలిటీ లోని ఎన్ హెచ్ 63 జాతీయ రహదారి పై బుధవారం మధ్యాహ్నం కురిసిన చిన్నపాటి వర్షానికి చెరువులా మారిన దృశ్యం. ఈ సమస్య రావడానికి గల కారణాలు జాతీయ రహదారిపై డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం కొట్టచ్చినట్టు కనిపిస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఈ రహదారిపై వెళ్లే వాహనదారులు చాలా. ఇబ్బందులకు గురైన గురవుతున్నారు. ద్విచక్ర వాహనాలైతే ఎక్కడ పడతారో తెలియదు. ప్రాణాలు కోల్పోతే గాని మున్సిపాలిటీ అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని స్థానికంగా నివసించే ప్రజలు గుసగుసలాడుతున్నారు. మున్సిపాలిటీ అయినా కూడా అభివృద్ధి అనేది శూన్యమని ప్రజలు అంటున్నారు. చుట్టుపక్కల ఉండే కుంటలు చెరువులు అన్నీ కబ్జాల గురవడమే దీనికి నిదర్శనం అని ప్రజలు గుప్పుమంటున్నారు. ఇకనైనా మున్సిపాలిటీ అధికారులు,నాయకులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జానారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/మియాపూర్

21.03 2024 రోజున జనగామ జిల్లా కట్కూరు వాసి, జే ఎన్ టి యు హెచ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డా . శాడగొండ కరుణాకర రెడ్డి మేనకోడలు అనూష రెడ్డి వివాహం అజిత్ రెడ్డి తో ఈ నెల 17 న మియాపూర్ లోని విశ్వనాథ గార్డెన్ లో జరిగింది. ఆరోజుఅందుబాటులో లేని కారణంగా, ఈ గురువారం రోజున అనూష రెడ్డి జగద్గిరిగుట్ట లోని స్వగృహంలో వ్రతం జరిగింది. వ్రతానికి హాజరైన జనా రెడ్డి నూతన దంపతులు అనూష రెడ్డి, అజిత్ రెడ్డి లను ఆశీర్వదించి కుటుంబ సభ్యుల అందరితో కలుపుగోలుగా ఆనందంగా గడిపారు . ఈ కార్యక్రమంలో శాడగొండ కరుణాకర్ రెడ్డి,కరుణ దంపతులు, అనూష తల్లిదండ్రులు వెంకట లక్ష్మి, రాం రెడ్డి, సోదరుడు అనిల్ రెడ్డి, సోదరి అర్చన, కుటుంబ సభ్యులు రజిత మధుకర్ రెడ్డి,సునీత వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ధనాధన్ టోర్నీ

రేపటి నుంచే
ఐపీఎల్ సమరం

రాత్రి మ్యాచ్‌లు
7:30 గంటలకు ప్రారంభం
మధ్యాహ్నం మ్యాచ్‌లు
3:30 గంటలకు షురూ..

- 17వ సీజన్ కోసం రంగం సిద్ధం
- ట్రోఫీ కోసం 10 జట్ల మధ్య ఫైట్
- తొలి టైటిల్ కోసం ఆర్సీబీ, పంజాబ్, ఢిల్లీ, లక్నో ఎదురుచూపులు
- టీ20 ప్రపంచకప్‌కు ముందు ఆటగాళ్లకు సువర్ణావకాశం



క్రికెట్ ప్రేమికులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ సమరం 17వ సీజన్ ఆరంభానికి రంగం సిద్ధమైంది. రేపటి (శుక్రవారం) నుంచే ధనాధన్ టోర్నీ ప్రారంభం కానుంది. దేశంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈసారి ఐపీఎల్‌ను రెండు విడతలుగా నిర్వహిస్తున్నారు. 17 రోజుల పాటు జరిగే తొలి దశ పోటీల్లో 21 మ్యాచ్‌లు జరగనున్నాయి. మార్చి 22 నుంచి ఏప్రిల్ 7 వరకు మొత్తం 10 వేదికల్లో ఈ మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందులో నాలుగు రోజుల్లో డబుల్ హెడ్డర్ మ్యాచ్‌లు ఉన్నాయి. టోర్నీ ఆరంభపు మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఢీ కొననుంది. ఈ మ్యాచ్‌కు చెన్నైలోని చెపక్ స్టేడియం వేదికకానుంది. ఏప్రిల్ 7న లక్నో వేదికగా జరిగే లక్నో సూపర్ జెయింట్స్‌గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగే మ్యాచ్‌తో తొలి విడత పోటీలు ముగియనున్నాయి. అలాగే ఈ ఏడాది జూన్‌లో ఐసీసీ టీ20 ప్రపంచకప్ జరగనుంది. అంతకుముందు జరిగే ఐపీఎల్‌తో టీమిండియాతో పాటు విదేశీ ఆటగాళ్లకు కూడా ధనాధన్ టోర్నీ సువర్ణావకాశంగా మారనుంది. ఇక్కడ సత్తా చాటుకుంటే వరల్డ్ కప్‌కు ఎంపిక చేసే జట్టులోనూ చోటు సాధించే అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. అందుకే ఈసారి ఐపీఎల్‌కు మరింత ప్రాముఖ్యత లభించనుంది.

## హోరాహోరీ ఖాయం

ఐపీఎల్ ట్రోఫీ కోసం మొత్తం 10 జట్లు యుద్ధానికి సిద్ధమయ్యాయి. టైటిల్ గెలుచుకునేందుకు అన్ని జట్లు ప్రత్యేకమైన ప్రణాళికలను రచించుకున్నాయి. ఆయా జట్ల ఫ్రాంచైజీలు వేలంలో భారీ మొత్తాలు చెల్లించి ప్రపంచ అగ్రశ్రేణి ఆటగాళ్లను సొంతం చేసుకున్నాయి. కొన్ని జట్లు పాత కెప్టెన్లను పక్కనపెట్టి నూతన సారథులతో కొత్త ఎడిషన్ కోసం సిద్ధమయ్యాయి. నాయకులతో పాటు తమ ఫలితాలు కూడా మారాలని భారీ ఆశలు పెట్టుకున్నాయి. ఇప్పటి వరకు 16 సీజన్లు జరుగగా అందులో అత్యధిక టైటిళ్లు సాధించిన జట్లు మాత్రం రెండే ఉన్నాయి. ధోనీ సారథ్యంలోని చెన్నై సూపర్ కింగ్స్, రోహిత్ శర్మ సారథ్యంలోని ముంబై ఇండియన్స్ చెరో 5 టైటిళ్లతో అగ్ర స్థానాల్లో ఉన్నాయి. కాగా ఈసారి ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ రోహిత్‌ను కాదనుకొని హార్దిక్ పాండ్యకు సారథ్యాన్ని అప్పగించింది. అనుభవజ్ఞుడైన కెప్టెన్ని వదులుకుని ఎంఐ తప్పుచేసిందా అనేది టోర్నీ మొదలైన తర్వాతే తెలుస్తుంది.

## ఐపీఎల్ కు ఎన్నికల ఎఫెక్ట్

ఈసారి కూడా ఎన్నికలు ఏడు దశల్లో జరగనుండడంతో ఎన్నికలు పూర్తయిన రాష్ట్రాల్లో మిగిలిన మ్యాచ్‌లను నిర్వహించేందుకు బీసీసీఐ కసరత్తు చేస్తోంది. ఏప్రిల్ 7న లక్నో వేదికగా జరిగే లక్నో సూపర్ జెయింట్స్‌గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగే మ్యాచ్‌తో తొలి విడత పోటీలు ముగియనున్నాయి. అలాగే ఈ ఏడాది జూన్ లో ఐసీసీ టీ20 ప్రపంచకప్ జరగనుంది. అంతకుముందు జరిగే ఐపీఎల్ తో టీమిండియాతో పాటు విదేశీ ఆటగాళ్లకు కూడా ధనాధన్ టోర్నీ సువర్ణావకాశంగా మారనుంది. ఇక్కడ సత్తా చాటుకుంటే వరల్డ్ కప్‌కు ఎం పిక చేసే జట్టులోనూ చోటు సాధించే అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. అందుకే ఈసారి ఐపీఎల్‌కు మరింత ప్రాముఖ్యత లభించనుంది.

## ఇప్పటివరకు ఐపీఎల్ ట్రోఫీలు గెలుచుకున్న జట్లు..

ఐపీఎల్ తొలి సీజన్ నుంచి ఇప్పటి వరకు చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్లు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నాయి. పోటీపడి మరీ ట్రోఫీలను దక్కించుకుంటున్నాయి. సీఎస్‌కే, ముంబై ఇండియన్స్ చెరో ఐదు టైటిళ్లను సొంతం చేసుకున్నాయి. 2023 ఎడిషన్‌లో చాంపియన్‌గా నిలిచిన చెన్నై టీమ్ ముంబై ఆధిక్యాన్ని 55తో సమం చేసింది. ముంబై (2013, 2015, 2017, 2049, 2020)లలో విజేతగా నిలవగా.. సీఎస్‌కే (2010, 2011, 2018, 2021, 2023)లలో టైటిళ్లను కైవసం చేసుకుంది. వీరిద్దరి తర్వాత కోల్‌కతా నైట్‌రైడర్స్ (2012, 2014) రెండు సార్లు ట్రోఫీని గెలుచుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ (2016), రాజస్తాన్ రాయల్స్ (2008), గుజరాత్ టైటాన్స్ (2022), డెక్కన్ చార్జర్స్ (2009) తలోసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడాయి. ఐపీఎల్ తొలి ఎడిషన్‌లో చాంపియన్‌గా నిలిచిన రాజస్తాన్ రాయల్స్ ఇప్పటివరకు మరో టైటిల్ గెలుచుకోలేక పోయింది. సన్‌రైజర్స్ కూడా 2016 తర్వాత నుంచి ఇంకో ట్రోఫీ కోసం ఎదురుచూస్తోంది. ఈసారి కమిన్స్ సారథ్యంలో రెండో టైటిల్ సొంతం చేసుకోని ఆ లోటును పూర్తి చేసుకోవాలని భావిస్తోంది. ఇక రెండేళ్ల క్రితమే ఐపీఎల్‌లో అడుగుపెట్టిన గుజరాత్ టైటాన్స్ తొలి ప్రయత్నంలోనే ట్రోఫీని కొల్లగొట్టి సంచలనం సృష్టించింది. రెండో ఏడాది కూడా రన్నరప్‌గా నిలిచి తృటిలో మరో టైటిల్‌ను మిస్ చేసుకుంది. అయితే గుజరాత్ జట్టును ముందుండి నడిపించిన ఆ జట్టు సారథి హార్దిక్ పాండ్యా ఈసారి ముంబై ఇండియన్స్ జట్టుకు మారిపోయాడు. దాంతో ఇప్పుడు కొత్త సారథి శుభ్‌మాన్ గిల్ సారథ్యంలో టైటాన్స్ ఎంత దూరం ప్రయాణిస్తుందో చూడాలి.

## టోర్నీలో పోటీ పడుతున్న 10 జట్లు..

1. చెన్నై సూపర్ కింగ్స్, 2. సన్‌రైజర్స్ హైదరాబాద్, 3. ముంబై ఇండియన్స్, 4. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, 5. గుజరాత్ టైటాన్స్, 6, పంజాబ్ కింగ్స్, 7, రాజస్తాన్ రాయల్స్, 8. కోల్‌కతా నైట్‌రైడర్స్, 9. ఢిల్లీd క్యాపిటల్స్, 10. లక్నో సూపర్ జెయింట్స్.

## ఈ జట్లకు అందని ద్రాక్షే..

కాగా, ఇప్పటి వరకు 16 ఐపీఎల్ సీజన్లు ముగిసినా కూడా కొన్ని జట్లకు మాత్రం ఐపీఎల్ ట్రోఫీ అందని ద్రాక్షగానే మిగిలి ఉంది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, ఢిల్లీd క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు ఒక్కసారి కూడా చాంపియన్‌గా నిలవలేక పోయాయి. స్టార్ ఆటగాళ్లతో కూడిన ఆర్సీబీ తొలి టైటిల్ కోసం ఇంకా పడిగాపులు కాస్తోంది. చాలా సార్లు ఫైనల్స్‌కు వెళ్లినా రన్నరప్‌తో సరిపెట్టుకుంది. మరోవైపు ఢిల్లీd క్యాపిటల్స్, పంజాబ్ తమ తొలి టైటిల్ వేటను కొనసాగిస్తూనే ఉన్నాయి. ఈసారైన వారి ప్రయత్నం ఫలిస్తుందేమో చూడాలి.

## చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్న ధోనీ.. రుతురాజ్‌కు బాధ్యతలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభానికి ముందు చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో కీలక మార్పు చోటు చేసుకున్నది. ఆ జట్టు కెపెన్సీ బాధ్యతల నుంచి మహేంద్ర సింగ్ ధోనీ తప్పుకున్నాడు. మహి స్థానంలో రుతురాజ్ గైక్వాడ్ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. ధోనీ ఐపీఎల్ ప్రారంభమైన 2008 నుంచి చెన్నై సూపరింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా కొనసాగుతూ వస్తున్నాడు.

2013 స్పాట్ ఫిక్సింగ్ నేపథ్యంలో ఫ్రాంచైజీని సస్పెండ్ చేసిన మినహా మిగతా మిగతా అన్ని సీజన్లకు కెప్టెన్ సేవలందించాడు. 2022 సీజన్ ప్రారంభంలో రవీంద్ర జడేజాకు పగ్గాలు అప్పగించగా.. ఎనిమిది మ్యాచ్‌ల అనంతరం ధోనీ కెప్టెన్సీ బాధ్యతలు అందుకున్నాడు. ఐపీఎల్ చెన్నై సట్టుకు 212 మ్యాచ్‌లకు నాయకత్వం వహించగా.. 128 మ్యాచ్‌లు గెలిచి.. 82 మ్యాచుల్లో ఓటమిపాలైంది.

గత ఏడాది అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్‌లో ధోనీ నేతృత్వంలోని చైన్నై సూపర్ కింగ్స్ జట్టు ఐదోసారి టైటిల్‌ను సాధించిపెట్టాడు. ధోనీ ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. ఆగస్టు 15, 2020న అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో కొనసాగుతున్నాడు. మిస్టర్ కూల్ తన కెరీర్‌లో 2007లో టీ20 వరల్డ్ కప్ టైటిల్, 2011 వన్డే ప్రపంచ కప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీని భారత్‌కు అందించాడు.



TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక



# ప్రభాస్ రాజాసాబ్‌లో వీఎఫ్ఎక్స్ పార్ట్‌పై నిర్మాత ఏమన్నాడంటే..?



టాలీవుడ్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ నటిస్తున్న చిత్రం రాజాసాబ్ ఇప్పటికే టైటిల్‌ను ఫైనల్ చేస్తూ ఇటీవలే ఫస్ట్ లుక్ కూడా విడుదల చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తోంది. హార్రర్ కామెడీ జోనర్ లో వస్తున్న ఈ మూవీని టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా రాజాసాబ్ గురించి ఆసక్తికర విషయాలను షేర్ చేసుకున్నారు విశ్వప్రసాద్.

ఈ విషయమై మాట్లాడుతూ..రాజాసాబ్ వీఎఫ్ఎక్స్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. మీరిప్పటివరకు ఆలోచించని అతిముఖ్యమైన పార్టు.. సిల్వర్ స్క్రీన్‌పై విజువల్ వండర్‌గా ఉండబోతుంది. రాజాసాబ్ విడుదల గురించి నిర్మాత మాట్లాడుతూ.. కల్కి 2898 ఏడీ లైన్‌లోకి వచ్చినప్పటి నుంచి సినిమా విడుదలపై ఎదురుచూస్తున్నాం. అనంతరం రాజాసాబ్ కంటెంట్‌కు సంబంధించిన అప్‌డేట్స్ అందిస్తాం. ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు.






## జగదేక వీరుడు అతిలోక సుందరి సీక్వెల్

- జగదేక వీరుడిగా రామ్ చరణ్
- అతిలోక సుందరిగా జాన్వీ

**ఉప్పెన బుచ్చిబాబు** దర్శకత్వంలో రామ్ చరణ్ జాన్వీ కపూర్ నాయకానాయికలుగా రూపొందనున్న కొత్త సినిమాకు క్లాప్ పడింది... ఈ సినిమా ప్రారం భోత్సవంలో జాన్వీ కపూర్ చీర కట్టులో మామ్ శ్రీదేవిని గుర్తు చేసింది. ఈ వేడుకలో ఆస్కార్ గ్రహీత, సంగీత దిగ్గజం ఏ.ఆర్.రెహమాన్ కూడా పాల్గొనడం ఆసక్తిని కలిగించింది. మెగాస్టార్ చిరంజీవి, స్టార్ డైరెక్టర్ శంకర్ కూడా ముఖ్య అతిథులుగా పాల్గొనడంతో వేదికకు కొత్త కళ వచ్చింది. ఇలాంటి వేదికపై రామ్ చరణ్ తన కథానాయిక జాన్వీ కపూర్ గురించి ప్రస్థావిస్తూ.. ఎప్పటి నుంచో చాలా మందికి సుదీర్ఘ కల నేను, జాన్వీ కపూర్ కలిసి సినిమా చేయాలని.. జగదేక వీరుడు అతిలోక సుందరి సీక్వెల్ చేయాలని కోరుకుంటున్నారు. నా శ్రేయోభిలాషులు, స్నేహితులు, మా కుటుంబం ఎప్పటి నుంచో ఆశపడుతున్నారు. ఆ అవకాశం ఈ సినిమా ద్వారా రావడం ఆనందాన్నిచ్చింది... అని అన్నారు. `చాలా మంది చాలా కాలంగా ఆశపడుతున్నారు..` అంటూ రామ్ చరణ్ స్పీచ్ లో నొక్కి చెప్పడంతో మళ్లీ ఉత్కంఠ మొదలైంది. భవిష్యత్ లో చరణ్ జాన్వీ జగదేక వీరుడు అతిలోక సుందరి సీక్వెల్ చేస్తారా? అంటూ మరోసారి ఫ్యాన్స్ లో చర్చ మొదలైంది. ఈ జోడీ అలాంటి ఒక క్లాసిక్ సినిమా సీక్వెల్లో నటించాలని అంతా ఆశపడుతున్నారు. కానీ దానికి ఎప్పటికి పునాది పడుతుందో వేచి చూడాలి. మాతృకలో చిరంజీవి శ్రీదేవి జంట అద్భుత నటనతో కట్టిపడేసారు. ఆ స్థాయి ప్రదర్శనతో చరణ్ జాన్వీ మెప్పించాలంటే దానిని బిగ్ ఛాలెంజ్ గా స్వీకరించాల్సి ఉంటుంది.

## మమితా బైజు కోసం.. పడిగాపులు

మలయాళంలో సూపర్ హిట్టైన ప్రేమలు సినిమా తెలుగులో కూడా యూత్ ఆడియన్స్‌ను అలరిస్తుంది.. సినిమాను రాజమౌళి తనయుడు కార్తికేయ తెలుగులో రిలీజ్ చేసేసరికి ఎక్కువ రీచింగ్ వచ్చింది. తెలుగు యువత అంతా కూడా ప్రేమలు హీరోయిన్ మమితా బైజుతో ప్రేమలో పడిపోతున్నారు. ప్రేమలు మలయాళంలో బ్లాక్ బస్టర్ కాగా తెలుగులో కూడా ఆ సినిమా బాగానే సందడి చేసింది. ఈ సినిమాలో నటించిన మమితా బైజుకి అయితే ఇక్కడ సూపర్ పాపులారిటీ వచ్చింది. సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కు తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. తెలుగు ఆడియన్స్ కు ఏ హీరోయిన్ అయినా నచ్చేస్తే ఆమెను ఒక రేంజ్‌కు లేపుతారు. ప్రేమలు రిలీజ్ అయినప్పటి నుంచి మమితా బైజు ట్రెండింగ్‌లో ఉంటుంది. ప్రేమలు చూసిన తర్వాత అమ్మడికి తెలుగులో క్రేజీ ఆఫర్లు వస్తున్నాయి. ఇప్పటికే తమిళంలో విష్ణు విశాల్‌తో ఒక సినిమా లాక్ చేసుకున్న మమితా తెలుగులో టైర్ 2 హీరో సినిమా కోసం సంప్రదించారని తెలుస్తుంది. అంతేకాదు తెలుగు మేకర్స్ అంతా కూడా మమితా బైజు వెంట పడుతున్నారు.




## అల్లు అర్జున్ @2.5M ఫాలోవర్స్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సౌత్ ఇండియాలో సెన్సేషనల్ రికార్డు సాధించాడు. తాజాగా బన్నీ ఇన్‌స్టాగ్రామ్‌లో 25 మిలియన్ల ఫాలోవర్లను సొంతం చేసుకున్నాడు. దీంతో 25 మిలియన్ల ఫాలోవర్లు ఉన్న తొలి దక్షిణాది నటుడిగా రికార్డులకెక్కాడు. ఐకాన్ స్టార్ తర్వాత విజయ్ దేవరకొండ (21.3 మిలియన్లు), రామ్ చరణ్ (20.8 మిలియన్లు), దుల్కర్ సల్మాన్ (14.1 మిలియన్లు), యశ్ (13.5 మిలియన్లు), మహేష్ బాబు (13.4 మిలియన్లు), ప్రభాస్ (11.7 మిలియన్లు), దళపతి విజయ్ (10.8 మిలియన్లు) ఉన్నారు. ఇక అల్లు అర్జున్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో 'పుష్ప 2' మూవీలో నటిస్తున్నాడు. 'పుష్ప: ది రైజ్ ' కు సీక్వెల్‌గా ఈ చిత్రం వస్తోంది. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ మూవీ ఆగస్టు 15వ తేదీన థియేటర్లలోకి రానుంది. 'పుష్ప 2' తర్వాత ఐకాన్ స్టార్ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్, సందీప్ రెడ్డి వంగాలతో సినిమాలు చేయనున్నాడని సమాచారం.

## కిరాక్ పుట్టిస్తున్న వరంగల్ పోరి

వరంగల్ అమ్మాయి అచ్చ తెలుగు పిల్ల ఈషా రెబ్బా క్రేజ్ సోషల్ మీడియాలో మరో స్థాయిలో ఉంటుంది. కానీ ఆమెకి టాలీవుడ్ లో ఆఫర్స్ మాత్రం అంతంత మాత్రమే. డస్కీ అందాలతో ఆకర్షించే ఈషాని టాలీవుడ్ దర్శకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. గతంలో ఈషా మీడియం రేంజ్ చిత్రాలు చేసింది. ఇప్పుడు దయ లాంటి వెబ్ సిరీస్ తో హిట్ కొట్టింది. కానీ ఆమె గ్లామర్ కి తగ్గ ఆఫర్స్ అందుకోవడం లో మాత్రం వెనుకబడే ఉంది. సోషల్ మీడియాలో ఈషా ఫోజులకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. సాంప్రదాయ చీరకట్టులో కళ్ళు చెదిరేలా అందంతో వెలిగిపోయే ఈషా రెబ్బా.. ట్రెండీగా మోడరన్ డ్రెస్సులో సైతం హాట్ లుక్ తో అదరగొడుతోంది. తాజాగా ఈషా షేర్ చేసిన ఫొటోస్ చూస్తే ఈమె నార్త్ భామలకు ఏమాత్రం తక్కువ కాదు అనిపిస్తుంది. కంప్లీట్ గా తన స్టైల్ మార్చేసిన ఈషా గోల్డ్ కలర్ డ్రెస్ లో ఫోజులు ఇచ్చింది. గ్లామర్ అనేది సూక్ష్మమైన ఆర్ట్ అంటూ ఈషా తెలిపింది. ఈషా లేటెస్ట్ ఫొటోస్ కి యువత ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.





## బాల రామయ్య సన్నిధిలో బుల్లి ప్రియాంక

బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా బుధవారం అయోధ్య రాముడిని దర్శించుకున్నారు. ముంబైలో జరిగిన ఓ ఈవెంట్ కోసం ఇటీవల ఇండియా వచ్చిన ఈ జంట అయోధ్యకు వచ్చారు. సంప్రదాయ చీరలో ప్రియాంక, కుర్తా పైజామా ధరించి నిక్ జోనస్ ఆలయానికి చేరుకున్నారు. రామయ్య దర్శనం, పూజల తర్వాత ఆలయ పూజారుల నుంచి తీర్థప్రసాదాలు అందుకున్నారు. పూజారుల ఆశీస్సులు తీసుకున్నాక వారితో కలిసి ఫొటోలకు ఫోజిచ్చారు. అయోధ్య ఎయిర్ పోర్ట్ లో దిగాక రెండేళ్ల వయసున్న తన కూతురు మాల్టీతో ప్రియాంక 'అయోధ్య' అని పలికించడం విశేషం..